బీఆర్ఎస్‌పార్టీ సమ్మేళనానికి విద్యార్థుల తరలింపుపై విమర్శలు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులను తరలించడంపై విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈమేరకు ఆదివారం మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు రాథోడ్ సంతోష్, ఘట్‌కేసర్ మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్‌లు వేర్వేరు ప్రకటనలో బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను అధికారపార్టీ సమావేశానికి ఏలా తరలిస్తారని వారు ప్రశించారు. బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి విద్యార్థులను పంపించిన ప్రిన్సిపల్‌పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ఏలాంటి భద్రత లేకుండా సమావేశానికి తరలించడం సమజంసంగా లేదన్నారు. మంత్రి మల్లారెడ్డి పాల్గొన్న ఈసమావేశానికి విద్యార్థులను తరలించడంపై విమర్శలు వస్తున్నాయని మంత్రి గురుకుల పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలని వారు హితవు పలికారు. జిల్లాలోని గురుకుల విద్యాసంస్థలకు పక్కా భవనాలను నిర్మించాలని సంతోష్, శివాజీనాయక్‌లు డిమాండ్ చేశారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

నేటి నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: సోమవారం నుంచి సీఎం కప్ క్రీడాపోటీలు జరుగనున్నాయి. ఈమేరకు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి చైర్మన్‌గా నియిమితులైన కమిటీ పోటీల నిర్వహణకు సిద్దమవుతున్నది. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని క్రీడామైదానంలో సీఎం కప్ పోటీల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రోజుకు ఒక క్రీడను నిర్వహించి మండల స్థాయిలో విజేతలను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తారని ఎంపిపి తెలిపారు. 15 ఏళ్ల నుంచి 36 ఏళ్ల వయస్సు కల్గిన వారు క్రీడల్లో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. ఆదివారం వరకు మండల కార్యాలయంలో క్రీడాకారుల పేర్లను అధికారులు నమోదు చేసుకున్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు మహిళలు, పురుషుల విభాగాల్లో ఉంటాయని ఈనెల 15న ఎదులాబాద్‌లోని క్రీడా ప్రాంగణంలో క్రీడలు జరుగుతాయని యువత పాల్గొనాలని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల స్థాయి పోటీల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీలో చైర్మన్‌గా ఎంపిపి, సభ్యకన్వీనర్‌గా ఎంపిడిఓ, సభ్యు లుగా జడ్పీటీసీ, తహశీల్దార్, ఎంఇఓ, ఎస్ఐ, మున్సిపల్ కమీషనర్, పీడీలను సభ్యులుగా నియమించారు.

ఫాక్స్‌కాన్‌తో 35 వేల మందికి ఉపాధి

రూ.3600 కోట్లతో సంస్థ ఏర్పాటు
నేడే ఫాక్స్‌కాన్‌కు భూమి పూజ
ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రముఖ నేతలు

ఇబ్రహీంపట్నం, మే 14, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం నియోజకవర్గ పరిధిలోని కొంగరకలాన్‌లో ఎలక్ట్రానిక్ పరికరా ల తయ్యారీ పరిశ్రమ ఫాక్స్‌కాన్ భూమి పూజ నేడు నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటి,పురపాలక శాఖ మంత్రి కేటి ఆర్,విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి,జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై సంస్థ ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేయనున్నారు. ఈ పూజ కార్యక్ర మం ఉదయం 10:00గంటలకు జరగనుంది.అనంతరం భారీ బహి రంగ సభ నిర్వహించనున్నారు.

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎలక్ట్రానిక్ పరికరాల తయ్యారీ పరిశ్రమ ఫాక్స్‌కాన్ రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొంగరకాలాన్‌లో రూ.3600 కోట్ల వ్యాయంతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కొంగరకలాన్‌లోని సర్వే నెం.300లలో 196 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే.

ఏడాదిలో పనులు పూర్తి

ఫాక్స్‌కాన్ సంస్థ నిర్మాణ పనులు ఏడాదిలో పూర్తిచేసుకోని తయ్యారీని ప్రారంభిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సంస్థలో సుమారు 35వేల మందికి ప్రత్యేక్షంగా,పరోక్షంగా స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి సంస్థ ప్రతినిధులు తెలిపారు.

భారీ బహిరంగ సభ

రాష్ట్ర ఐటి,పురపాలక శాఖ మంత్రి కేటిఆర్,విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి,జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు హాజరై భూమి పూజ నిర్వహించిన అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.సభ ఏర్పాట్లను ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులు దగ్గరుండి చూసుకుంటున్నారు. సభాస్థలి, సభావేదిక, భోజన శాల పనులు చకచక సాగుతున్నాయి.

బంగారు కొండాల పట్నం నియోజకవర్గం

కొంగరకాలాన్‌లో జిల్లా కలెక్టర్ కార్యాయలం నిర్మించడంతో ఈ ప్రాంతం బంగారు కొండాలా మారిందన్నారు.ప్రపంచ దిగ్గజ ఎలక్ట్రానిక్ పరికరాల తయ్యారి సంస్థ ఫాక్స్‌కాన్ కంపనీ ఏర్పాటు ఇబ్రహీం పట్నం నియోజకవర్గం అభివృద్ధిలో కీలకమైన ఘట్టమని చెప్పారు. దీంతో భూముల ధరలు పెరగడంతో పాటు నియోజకవర్గ యువతకు భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమ ఏర్పాట్లను అధికారులు, ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఐటి,ఇసి డైరక్టర్ సుజయ్,టిఎస్ఐఐసి సిఇఒ మధుసూదన్, ఫాక్స్‌కాన్ తెలంగాణ మేనేజర్ బ్రయన్‌కోర్,డిసిపి సిహెచ్. శ్రీనివాస్‌లతో ఏర్పాట్లపై చర్చించారు.ఆయన వెంట రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకట



సభావేదిక దృశ్యం

మణారెడ్డి, ఎసిపి ఉమామహేశ్వర్‌రావు,టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ రవి, సిఇఒలు రవికుమార్, కాశీనాథ్ ,భాస్కర్,ఫాక్స్‌కాన్ ప్రతినిధి శర్మ తదితరులున్నారు.

శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి

అవుశాపూర్‌లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర

ఘట్‌కేసర్ రూరల్, మే 14, ప్రభాత వార్త: మండలంలోని అవుశాపూర్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రను బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డితో పాటు గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని భిక్షపతి గౌడ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కొలిచెలిమే వీరేశం, స్థానిక నాయకులు కందకట్ల దయాకర్ రెడ్డి, సాకేత్ శర్మ, కొత్త నరేందర్, గుమ్మడి శ్రీనివాస్, గుర్రం వినయ్‌రెడ్డి, సాయి, బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

పిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్‌కు,డిసిసి ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డిలు స్వీట్లు పంచుకుంటున్న దృశ్యం

కడ్తాల్,మే 14 ప్రభాతవార్త : రాబోయే రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పక్షాన జనం ఏకమై కాంగ్రెస్‌ను గెలిపించి రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధి ఋణం తీర్చుకుంటారని అదేవిధంగా కేంద్రంలో కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధి ప్రధాని అవుతారని దానికి కర్ణాటక ఎన్నికలే ఉదాహరణ అని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధి భారత్ జోడో యాత్రతో ప్రజల్లో ఆలోచన మార్పు వచ్చిం దని అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉండి పార్టీని గెలిపిస్తారని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజ యం సాధించి అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మైసిగండిలో నాయ కులు స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో టిపిసిసి డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, రాజునాయక్, తులసి రామ్, భోనిశంకర్ నాయక్, రమేష్, సికిందర్, సుమన్, విజయ్, గుండ్య, భాషా, సక్య, సుధీర్ పాల్గొన్నారు.

15కోట్ల నిధుల పనులకు నేడు శంఖుస్థాపనలు

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ మంజూరైన టియుఎఫ్ఐడీసీ రుణ నిధులు రూ. 15కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నేడు సోమవారం శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని పలు వార్డులలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, పార్కులు, మినీ ట్యాంకుబండ్ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. చైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్ అధ్యక్షతన జరిగే శంఖుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్మా జైపాల్‌యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు కమీషనర్ తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- శాసన మండలి డీప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

పార్టీలో చేరుతున్న వారికి కండువాలువేసిఆహ్వానిస్తున్న దృశ్యం

షాద్‌నగర్, మే 14, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప విజన్ ఉన్న నాయకుడని అలాంటి నాయకుడి ఆధ్వర్యంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదిగిందని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డీప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శాసన మండి డీప్యూటీ ఛైర్మన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాసన మండలి డీప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ... తెలంగాణ రాకముందు హేళన చేసిన ప్రతి ఒక్కరు నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా చూస్తున్న గొప్ప నేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో సహితం ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. పార్టీలో కొత్త పాత అనే తేడాలు లేవని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పార్టీలో చేరిన నాయకులకు సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... మన బలం, బలగాం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలేనని, వాటిని ప్రజలకు చేరవేసేలా చూసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంటుందని అన్నారు.పార్టీలో చేరిన వారిలో చిన్నయ్యగారి ఎల్లయ్య, బ్యాగరి రవీందర్, రమేష్, జంగయ్య, నర్సింలు, మల్లయ్య, రామయ్య, రమణ, పోలె జంగయ్య, రాజ్‌కుమార్, బాలయ్య, వెంకటయ్య, పోచయ్య, జగన్, శ్రీను, యాదగిరి, రాజేందర్, అంజయ్య, సాయిలు, శ్రీను, శ్రీనివాస్, బోడ రమేష్, గణేష్, లింగారం రవీందర్‌గౌడ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దేవతామూర్తుల విగ్రహ పున:ప్రతిష్ఠ

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి

పూడూరు, మే 14, ప్రభాతవార్త : పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో ఆదివారం ధ్వజస్తంభం,బొడ్రాయి,నవగ్రహ,మైసమ్మ,ఊరడమ్మ,ఈదమ్మ దేవతామూర్తుల విగ్రహాల పున: ప్రతిష్ఠ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోత్సరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయాల అభివృద్ధికి రూ.75 వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనకోసం ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున హాజరై మ్రొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో పలు గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా రామ నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనజా వేణుగోపాల్,మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు,ఎంపిటిసి సురేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు..
నాయకులను నిలదీయండి

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పిలుపు

కొందుర్గులో పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

కొందుర్గు, మే 14, (ప్రభాతవార్త) : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేయకుండా రంగారెడ్డి జిల్లా ప్రజలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓ ట్లు అడిగే హక్కు లేదని సీఎల్పీ నేత భట్టు విక్రమార్క అన్నారు. ఫిపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 59వ రోజు ఆదివారం నాడు మండల పరిదిలోని ఉమ్మెంత్యాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... ప్రాణహిత ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లాకు నీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో డిజైన్ చేయగా అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైన్ చేసి ప్రాణహిత ప్రాణం తీసిందని ఆరోపించారు. పాలమూరు -రంగారెడ్డి జిల్లా ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించి దాని ద్వారా జిల్లాను సస్యశ్యామలం చేయడానికి సాగు నీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం 10 సంవత్సరాలు గడుస్తున్న చుక్క నీరు ఇవ్వలేదని అన్నారు. ప్రాజెక్టు నిర్మించలేనందునా ఓట్లు అడిగే హక్కు వారికి లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులను ఊళ్లల్లో తిరుగనివొద్దని నిలిపివేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద ప్రభుత్వం 1.25 లక్షల కోట్ల రూపాయలను గోదావరిలో పోసి సముద్రం పాలు చేసిం దని మండిపడ్డారు. నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి పేద ప్రజల రక్తాన్ని పీల్చుకుతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దొరల ప్రభుత్వంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో కర్ర కాల్చి వాత పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ప్రభుత్వం కోసం ఇందిరమ్మ రాజ్యం కావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ వీర్లపల్లి శంకర్, మండల శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం గ్రేవ్‌యార్డుకు నిర్మించిన
ప్రహరీగోడ ప్రారంభం

శామీర్‌పేట, మే 14, ప్రభాతవార్త

తుర్కపల్లిలో ముస్లిం గ్రేవ్‌యార్డు కోసం నిర్మించిన ప్రహరీగోడను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. ఆదివారం శామీర్‌పేట మండ లంలోని తుర్కపల్లి గ్రామంలో ముస్లిం గ్రేడ్‌యార్డు (ఖబరస్థాన్) కోసం మంత్రి స్వంత నిధులు సుమారు 10లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీగోడను ఆయన విచ్చేసి ప్రారంభించారు. ఆ తరువాత తుర్కపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల కోసం నూతన భవనం నిర్మించటంతో దానిని మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ భవన నిర్మాణంకు మంత్రి కొంత వరకు స్వంత నిధులు, మిగతా దాతల చేయూతతో నిర్మించిన భవనాన్ని మంత్రి మల్లారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎంపిటిసి,వైస్‌ఎంపిపి సుజాత, ఉపసర్పంచు యూసుఫ్‌బాబు, జడ్పీకో ఆప్షన్‌సభ్యులు జహీర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, నాయకులు ఫణిరాజు, యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక చింతన

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి
హాజరైన ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ఎంపీ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, మే 14, (ప్రభాతవార్త) : గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని దూసకల్ గ్రామంలో శ్రీ గణపతి పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి, అభయాం జనేయ, నవగ్రహ, నందీశ్వర, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి గ్రామస్థుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన అశేష భక్తజన సంద్రం మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం ఆర్చకులు ఎంతో వైభవంగా జరిపించారు. ఆలయ ప్రారంభం సందర్భంగా గత ఐదు రోజులుగా నిత్య హోమాలు నిర్వహిస్తూ విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజ స్థంభం ప్రతిష్ట వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన దేవాలయ విగ్రహాల ప్రతిష్టాపనకు ముఖ్యఅతిథులుగా మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితర పట్టణ పురప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ప్రముఖులకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచి మురళీధర్‌రెడ్డి, గ్రామస్థులు, యువకులు పెద్ద ఎత్తునన సహకరించి వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో దేవాలయాలను నిర్మించడం వల్ల ఆధ్యాత్మిక చింతన, భక్తిభావాలు పెంపొందుతాయని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ రాజా వ రప్రసాద్, షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరువిష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ విశ్వం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, గ్రామస్థులు, భక్తులు తదితరులు హాజరయ్యారు.

కన్నుల పండువగా కల్యాణోత్సవం

శామీర్‌పేట, మే 14, ప్రభాతవార్త

ఉద్దెమర్రి గ్రామంలో శ్రీవిష్ణు, శ్రీశివాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జరిగిన శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం కన్నుల పండుగగా ఘనంగ జరిగింది. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో శ్రీవిష్ణు, శివాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగ జరిగింది. భారీ సంఖ్యలో పలువురు దంపతులు కల్యాణోత్స వంలో కూర్చున్నారు. అదే విధంగ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నెల 11నుంచి 15వ తేదీ వరకు శ్రీవిష్ణు,శ్రీశివాలయ దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అక్కన్న,మాదన్నలు నిర్మించిన పురాతన రాతికట్టడ ఆలయంలో శివ పంచాయతన సహిత ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం, 37వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగ ఆలయ ప్రాంగణంలో యజ్ఞహోమాలు, ప్రత్యేక పూజలు వేదపండితులు తిగుళ్ల వేంకటేశ్వరశర్మ, మాదవశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొని కల్యాణోత్సవం, విగ్రహ ప్రతిష్టల సందర్భంగ పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం రోజున ఆలయంలో యంత్ర ప్రతిష్ట, శివుని (లింగం) ప్రతిష్ట కార్యక్రమం జరుగనున్నందున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. 15న సోమవారం విగ్రహ,ధ్వజ ప్రతిష్ట జరిగిన తరువాత బ్రహ్మోత్సవాలు ముగింపు కార్యక్రమం జరుగనుంది.

కర్నాటకలో గెలుపుతో కాంగ్రెస్ సంబురాలు

ఘట్‌కేసర్‌లో విజయోత్సవ ర్యాలీ, చౌదరిగూడలో మిఠాయిలు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కర్నాటకలో కాంగ్రెస్ గెలుపుపై నినాదాలు చేసూ్త నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. చౌదరిగూడ, వెంకటాపూర్, తేనుగూడెం తదితర గ్రామాల్లో నాయకులు విజయోత్సవ సంబరాలు జరిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, తెలంగాణాలో కూడా కర్నాటక ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులకు ఋణమాఫీ, డబుల్‌బెడ్ రూమ్, దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ వంటి పథకాలను అమలు చేయడంలో బీఆర్ఎస్ సర్కారు విఫలమైందని విమర్శించారు. పెట్రోలు, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను పెంచి బీజేపి ప్రభుత్వం పేద, సామన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక

'పిఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశ్వకర్మ సెల్ కోకన్వీనర్ పడకంటి బ్రహ్మాచారి

హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్రమోడి విశ్వకర్మీయుల సంక్షేమం కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పిఎం కౌశల్ సమ్మాన్ యోజన పథకాన్ని రాష్ట్రంలోని విశ్వకర్మీయులు సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మసెల్ కోకన్వీనర్ పడకంటి బ్రహ్మాచారి తెలిపారు. ఈ పథకంపై విశ్వకర్మీయులకు పూర్తి అవగాహన పెంపొందించడానికి ఈనెల 15న పిఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ సభ మల్లాపూర్‌లోని వివిఎన్‌ఆర్ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసాల బ్రహ్మాచారి అధ్యక్షతన జరుగుతుందని ఆయన తెలిపారు. అంబర్‌పేటలోని విశ్వకర్మ కమ్యూనిటీహాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పడకంటి బ్రహ్మాచారి మాట్లాడుతూ విశ్వకర్మీయులకు ఎంతో ఉపయోగంగా ఉన్న ఈ పథకాన్ని పల్లెపల్లెకు తీసుకెళ్లడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన విశ్వ కర్మ వర్గాల వారిని ఎంఎస్ఎంఇ వాల్యూచైన్‌తో అనుబంధానిస్తా రని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న శిల్పకళలను నమ్ముకున్న వారి నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మాన్ యోజన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్, బిసి కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్‌రాజు, బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మము పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. సమ్మాన్ సభ వాల్‌పోస్టర్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండది సంజయ్‌కుమార్ ఆవిష్కరించారని తెలిపారు. ఈ సమావేశంలో చేరాల జలందరాచారి, కొంపోజు గోవర్ధనాచారి, నాంపల్లి సోమచారి, తల్లోజు చెన్నయ్య చారి, పరిపూర్ణచారి, శ్రీరామదాస్ వెంకటరమణచారి, ముత్తోజు ముధచారి, ఆవంచి మురళిచారి, రమణ తదితరులు పాల్గొంటారని పడకంటి బ్రహ్మాచారి తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనానికి భారీఎత్తున తరలి రావాలి

తిరుమలగిరి, మే 14 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రంగరవిందర్ గుప్త అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి అర్టీసిసి కాలనీలోని జయ లక్ష్మి గార్డెన్‌లో జరగనున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ వేధికను తెలంగాణ ఉద్యమకారుడు రంగ రవీందర్ గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకే ఆత్మీయ సమ్మేళనం చేపట్టామని చెప్పారు. సోమవారం జరగనున్న ఆత్మీయ ఎసమ్మేళనానికి వార్డు పరిధిలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా మదర్స్‌డే

మాతృదినోత్సవ వేడుకల్లో కేక్ తినిపిస్తున్న మర్రిరాజశేఖర్ రెడ్డి

అడ్డగుట్ట, మే 14 ప్రభాతవార్త: మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలోని బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్,ప్రవీణ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధర్స్‌డే వేడుకలకు మలా ్గజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాతృమూర్తులతో కలిసి మదర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాజు సింగ్, టింకూ గౌడ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సంస్థల సేవలు స్ఫూర్తివంతం

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

శివం రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అందిస్తున్న సేవలు స్ఫూర్తివంతమైనవని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం విద్యానగర్, శివమ్ రోడ్డులోని శివం వద్ద శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసత్యసాయిసేవా సంస్థ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. ఈ సంస్థ సేవా కార్యక్రమాల్లో తనవంతు సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. వేసవి చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఎం కెసిఆర్ ప్రత్యేక చర్యల ఫలితంగా నగరంలో మంచినీటి సమస్య లేకుండా పోయిందని పేర్కొన్నారు.

వైభవంగా నల్లపోచమ్మ దేవతా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

మెహిదీపట్నం, మే 14, ప్రభాతవార్త : కార్వాన్ కనకదుర్గానగర్‌లో శ్రీ నల్లపోచమ్మ దేవతా విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తజనసందోహం నడుమ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదుర్గా నగర్ కాలనీలో ఆధ్యా త్మిక వాతావరణం నెలకొంది. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని చల్లంగా చూడుతల్లి అంటూ వేడుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గోపూజ, ధ్వజారోహణం, గణపతిపూజ, స్వస్తి పుణ్యాహ వాచనం, పంచగవ్యప్రాశనం, యాగశాల ప్రవేశము అంకురారోహనం మంటప దేవతా పూజలను నిర్వహించారు. వేడుకల్లో బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, నియోజకవర్గ కన్వీనర్ ఆకుల గోవర్ధన్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఠాకూర్ అమర్‌సింగ్‌కు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ప్రత్యేక పూజల్లో బుగిడి అనూప్‌కుమార్, కోటేష్, భిక్షపతి స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఠాకూర్ అమర్‌సింగ్

కర్ణాటక ఎన్నికల ఫలితాలు బిజెపికి చెంపపెట్టు

సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్

సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలు బిజెపికి చెంపపెట్టువంటిదని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఓడించిన తీరు ప్రధాని నరేంద్రమోదీపై ఉన్న వ్యతిరేకతకు అద్దపడుతుందన్నారు. ఎన్నికల్లో ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు 135 ఇచ్చి ప్రజలు ఆశీస్సులు అందజేయడం హర్షణీయమన్నారు. తమ పార్టీ ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్ర ఇన్‌చార్జీ లక్ష్మణ్‌యాదవ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకే ఎక్కువగా మొగ్గు చూపించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టెలా వ్యవహరిస్తున్నదని, ధరలు పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్య రంగాలలో కనీస సౌకర్యాలు కల్పించకలేకపోవడం జరిగిందన్నారు. అందుకే ప్రజలు బిజెపిని తిరస్కరించారని కుమార్‌చౌదరియాదవ్ చెప్పారు.

విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చును

హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్

జైస్వాల్‌ను సత్కరించిన మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 14 ప్రభాతవార్త: విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చునని, సాధించలేనిదంటూ ఏది ఉండదని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహా లక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. విద్య కేవలం ఉపాధి, ఉద్యోగం కోసమే కాదని జీవితంలో ఆనేక విజయాలు సాధించడానికి, సంఘటనలు ఎదుర్కొనటానికి, ప్రపంచం లోని విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవచ్చునని తద్వారా సమాజానికి విశేషమైన సేవలు అందించవచ్చునని ఆమె తెలిపారు. కార్యకర్తల చెంతకు కార్పొరేటర్ అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం హిమాయత్‌నగర్‌లోని బూత్ నెంబరు 19లో ఉన్న కార్యకర్తలను ఆమె కలిశారు. ఈ సందర్భంలో చిన్న వయసులోనే నన్నయ్య విశ్వవిద్యాలం నుంచి డాక్టరేట్ సాదించిన అంతర్జాతీయ టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్‌ను కలిశారు. ఆమెను కార్పొరేటర్ ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు రామన్‌గౌడ్, నగర నాయకులు నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, సత్యనారాయణలాల్, మల్లేష్, భాను, ప్రకాష్, బిందియా, పద్మజ, వేణుగోపాల్‌యాదవ్, రాజుగౌడ్, అనిల్ నైనా జైస్వాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఆలయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా తదితరులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయంలో మన్యుసూక్తపూర్వక, పంచామృత, సిందూర అభిషేకం, అర్చన, ఆకుపూజ, వడమాల పూజలు, విశేష పూజలుంటాయని, సాయంత్రం ఊంజల్‌సేవ, డోలోత్సవం మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు బుగ్గాలక్ష్మిపతిశర్మ, పునర్‌నిర్మాణ కమిటీ సభ్యులు డాక్టర్ టి.రామకృష్ణ, రమణ, మురికి గణేష్, పద్మ బాసాని, అర్చకులు కె.కృష్ణమూర్తి, కందాళ వెంకటాద్రి, ఎస్‌బివిఎన్.ఆచార్యులు, శివ, సి.వంశీ పాల్గొన్నారు.

ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయంలో.. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో రావడం కనిపించింది. ఈసందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, సిందూరాభిషేకం, అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీగణపతి స్వామివారికి శతకలశాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి ఆలయం ప్రధాన అర్చకులు కాశీనాథ్‌శర్మ, కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్.వెంకటరమణ, వెంకటగోవిందరావు, రాజాశ్రీనివాస్, హనుమంతరావు, రమణమూర్తి, దశరథ్, హరిత, స్వరూప, అర్చకులు

పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

జగన్మోహనాచార్యులు, రామాచార్యులు, బుచ్చమాచార్యులు పాల్గొన్నారు. చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో.. చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని హనుమాన్ విగ్రహానికి కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో రావడంతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక పంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో.. బాగ్‌లింగంపల్లి శ్రీ షిరిడిసాయిబాబా ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక వైస్‌చైర్మన్ పెదోళ్ల గంగారెడ్డి, ధర్మరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముగిసిన చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి శృంగార డోలోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. పాంచరాత్రాగ శాస్త్రోక్తంగా ఉత్సవాలను ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు, ఆలయం వంశీయులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్-కీర్తి దంపతులు, ఈవో కె.రామాంజనేయుల సమక్షంలో విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, మహా నివేదన, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఘటాభిషేక కార్యక్రమం 81 కలశాలతో జరిగింది. అభిషేకం చేయించుకున్న వారికి స్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశాలను ఇచ్చారు. మహానివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం పూర్తి అయిన అనంతరం స్వామివారి శృంగార డోలోత్సవం జరిగింది. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వేదపండితులకు, అర్చకస్వాములకు సన్మాన కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలు ఈ కార్యక్రమంతో సమాప్తమయ్యాయి.

ఏక్తా యాత్రకు తరలివెళ్లిన బిజెపి నాయకులు

గన్‌ఫౌండ్రి, మే14ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం హన్‌మాన్ జయంతిని పురస్కరించుకుని హిందు ఏక్తా యాత్రకు పెద్ద ఎత్తున్న బిజెపి నాయకులు,కార్పొరేటర్లు తరలివెళ్లారు.హిందు ఏక్తా యాత్రకు ముఖ్యఅతిథిగా విచే ్చసిన అస్సా ం ముఖ్యమంత్రి హిమంత్‌బిశ్వ శర్మకు తమిళనాడు బిజెపి ఇన్‌చార్జ్ పి.సుధాకర్‌రెడ్డి, తెలంగాణ బిజెపి జనరల్ సెక్రటరీ జి.ప్రేమేందర్‌రెడ్డి, జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ బొకె అందచేశారు.

ఘనంగా హనుమాన్ జయంతి

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మూసాపేట, మే 14, ప్రభాతవార్త : 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల శ్రీ అభయ ఆంజేయ స్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర ్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, అర్వరవి, కటిక రవి పాల్గొన్నారు.

నడిరోడ్డుపై కారు దగ్ధం

అడ్డగుట్ట,మే 14 ప్రభాతవార్త: సికింద్రాబాద్ రైల్ నిలయం ముందు నుంచి వెళ్తున్న ఓ కారులో అకస్మత్తుగా మంటల చెలరేగాయి. చూస్తుండగానే కారులో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన కారుయజమాని కిరణ్ బయటకు వచ్చి తప్పించుకున్నాడు. కారు ఇంజన్‌లో వేడి తాకిడికి మంటలు చెలరేగడంతో వాహన దారులు భయాం దోళనుగురైయ్యారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలనుఆర్పారు. అప్పటికే కారు కాలిబూడిదైందని పోలీసులు తెలిపారు. ఈ కేసును గోపాలపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అభినందన సత్కారం

చిక్కడపల్లి, మే 14 ప్రభాతవార్త: ఫాస్ ఫిలిం సొసైటీ సిల్వర్ జుబిలీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. సొసైటీ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘసేవకురాలు, ఫాస్ ముంబై కార్యక్రమాల చైర్‌పర్సన్ పి.లక్ష్మి మణిమోహన్‌రావును సత్కరించి అభినందించారు. ప్రముఖ సినీనటుడు సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై సత్కరించారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అవార్డుగ్రహీతలు, సినీనటీమణులు రోజారమణి, దివ్యభారతి, మాళవిక సమక్షంలో సత్కరించారు.

బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కెసిఆర్ కృషి

గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌ను శాలువ కప్పి సన్మానిస్తున్న మహిళా అధ్యక్షులుగా శీలం సర్వసతి

గోషామహల్,మే14ప్ర భాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ (బిలాల్)అన్నారు.నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నందకిషోర్‌వ్యాస్‌ను మహిళ అధ్యక్షురాలు శీలంసర్వసతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో బేగంబజార్ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజవ్యాస్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు అనిత,సంతోషి,లావణ్య,రేణుక,మాధవి తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికోసం నాన్న సాయన్న ఎంతో కృషి చేశారు

బేగంపేట మే 14,ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో తమ తండ్రి దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న ఎంతో కృషి చేసారని,ఆయన కుమార్తెలు లాస్యనందిత,నివేదితలు అన్నారు.ఆదివారం రసూల్‌పురా సిల్వర్ కాంపౌండ్ వార్డు2లో వారు తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ముందుగా వారు తమ తండ్రి దివంగత సాయన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి దండ వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయన్న అంటే కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలు కూడా ఎంతో ప్రేమాభిమానాలు చూపించే వారని,ఆయన వారసురాళ్లగా ప్రజలకోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని,ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కారానికి కృషి చేస్తామని వారు ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలరాజు, నరేష్,రఫిక్, అజీమ్, తోఫిక్, యాదన్న, సాగర్,నిసార్,రామ్ శంకర్,బాపు,గోపి, రాజు,అహ్మద్ కిషోర్,సాజేర్,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి రామాలయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి

తార్నాక, మే 14 ప్రభాతవార్త: హబ్సిగూడ లోని కాకతీయనగర్‌లో గల శ్రీమహంకాళి రామాలయ దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ కార్యాలయం, పాకశాలను ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి ముఖ్య అథితులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. దేవస్థాన చైర్మన్ గాయం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి పాలక మండలి సభ్యులు సిహెచ్ లక్ష్మినారాయణ, ప్రతాప్‌రెడ్డి, మనోహర్, పూర్ణచందర్, రమాదేవి సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అర్చకులు గట్టు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో ఉదయం అభిషేకంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆయా కార్యక్రమాలను గాయం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి, క్లర్కు శ్రీనివాసాచారి, సిబ్బంది ఓదేలు సమ్మక్కతో పాటు పలువురు కాలనీప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

దోపిడీ కుల పార్టీలను ఓడించకపోతే దళిత జాతికి బానిసత్వం తప్పదు

డిబిపి జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ హెచ్చరిక

సైఫాబాద్, మే 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దోపిడీ కులాల రాజకీయ పార్టీలను ఓడించకపోతే నిమ్న జాతులకు సామాజిక బానిసత్వం తప్పదని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ హెచ్చరించారు. రాష్ట్రంలో అధునిక నియంతృత్వ సిఎం కెసిఆర్ దోపిడీల అప్రజాస్వామిక అరాచక రాజ్యం కొనసాగుతున్నదని ఆరోపించారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లో పార్టీ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కై అంత ర్గతంగా మేజార్టి దళిత బహుజన జాతులను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అణివిసేస్తున్నాయని, ఈ దోపిడీ కులాల పార్టీల నాయకత్వం నుంచి దళిత జాతికి అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా ఓటు వేయాలని రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం తమ దళిత బహుజన పార్టీ రాజకీయ పోరాటం చేస్తున్నదని తమ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి చట్ట సభలకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక, క్రిమినల్ మాఫియా పాలనపైన ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేశారని సెక్యులర్ ప్రజాస్వామ్య పార్టీలను ఆదరించారని, కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఉంది కాని తెలంగాణ కాంగ్రెస్‌లో కుల దురహంకార ఉన్నాదులు ఉన్నారని ఆరోపించారు. అలాగే అంబేద్కర్ ఆలోచన వ్యతిరేకులు, కుల ఆదిపత్య శక్తులు ఉన్నాయని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో దళిత బహుజన పార్టీ అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తుందన్నారు. బిఎస్పి అధినేత మాయావతి నేతృత్వంలోని ఈ పార్టీ మనువాదులైన ఆర్ఎస్ఎస్, బిజెపి ఏజెంట్‌అని, అంబేద్కర్ భావజాలానికి బిఎస్పి వ్యతిరేకంగా ఉందని అగ్రకుల భూస్వామ్య వర్గ రాజకీయ కార్పొరేట్ వ్యాపార వర్గమన్నారు. బిఎస్పి పట్ల తెలంగాణలోని దళిత జాతి అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ నెల 17న ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో తీసుకున్న కార్యాచరణను అమలు పరచడానికి రాష్ట్ర ప్రతినిధి బృందం సిద్ధంగా ఉండాలని వడ్డమూరి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు డా.వి.ఎల్.రాజు, బీరం సతీష్‌కుమార్, సిలివేరి వసంతరావు, ఇటికాల గణేష్ దేవునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డమూరి కృష్ణస్వరూప్

కాంగ్రెస్ పార్టీని ప్రజలు అన్ని వేళల ఆదరిస్తారు

ఎస్పీఆర్‌హిల్స్ చౌరస్తాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కంటెస్టెడ్ కార్పొరేటర్ భవానిశంకర్

యూసుఫ్‌గూడ, మే 14, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీని ప్రజలు అన్ని వేళల ఆదరిస్తారని పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని రహమత్‌నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భవానిశంకర్ అన్నారు. ఆదివారం రహమత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటకలో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించి పట్టంకట్టారని అదేపరిస్థితి రాబోయే రోజుల్లో తెలంగాణలోనూ జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ

సాయిగణేశ్ నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు అడిగితెలుసుకుంటున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

మార్నింగ్ వాక్‌లో సమస్యలపై ఆరా తీసిన చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, మే 14, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని సాయి గణేశ్‌నగర్ కాలనీలో ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా చైర్మన్ బి. కొండల్ రెడ్డి పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. కాలనీలో రోడ్లు, విద్యుత్, నీటి సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఎదైనా సమస్యలుంటే తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గతంలో రోడ్లు గుంతల మయంగా ఉండగా కాలనీవాసుల అభ్యర్థన మేరకు మట్టిపోయించి రోడ్లల్లోని గుంతలను పూడ్చివేసినట్లు తెలిపారు. ఎ సమస్యలున్నా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కాలనీవాసులు గణేశ్, బుచ్చిరెడ్డి, ప్రవీణ్‌కుమార్, సత్యం, చెన్నూరు శ్రీనివాస్, అలీభాయ్, కోటిరెడ్డి, దిలీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ క్రీడాపోటీలు ప్రారంభం

జిల్లెడు చౌదరిగూడ, మే 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవన్ ఆవరణలో సోమవారం సీఎం కప్ 2023 క్రీడాపోటిలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రాడా పోటీలు ఈ నెల 15వ తేది నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొ న్నారు. కబ్బడి, వాలీబాల్, కో కో , రన్నింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గల యువతి యువకులు క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నాయకులు

స్థల పరిశీలన చేస్తున్న కాలంగ్రెస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, మే 14,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని రాజుతో పాటు మండల నాయకులు పరిశీలించారు. సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని సన్నహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీఎల్పి నేత బట్టి విక్రమార్క పాల్గొంటున్నట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సలీమ్, వెంకట నర్సింహారెడ్డి, ఆశోక్, శివకుమార్, రాంరెడ్డి, యాదగిరి, నీలయ్య, రవి, యాదయ్య, జంగయ్య, మహెష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో పిఎసిఎస్ చైర్మన్ పూజలు

ప్రత్యేక పూజలో పాల్గొన్న గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్,మే 14 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తున్నదని డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా పేర్కొన్నారు. హిందువుల ఆరాధ్య దైవం హనుమాన్ జయంతి సందర్భంగా కడ్తాల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు భక్తి భావాలు అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో బాచిరెడ్డి వెంకట్‌రెడ్డి దంపతులు, అశోక్‌రెడ్డి, హనుమాన్ యూత్ అధ్యక్షులు మహెందర్‌రెడ్డి, జగదీష్, తరుణ్, మల్లేష్, శ్రీమన్నారాయణ పంతులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన విఠల్‌రెడ్డి



వదువరులను ఆశీర్వదీస్తున్న విఠల్‌రెడ్డి

పెద్దేముల్, మే 14, ప్రభాతవార్త: పెద్దెముల్ మండలంలోని కందనెల్లి జీపీఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, మంబాపూర్ గ్రామానికి చెందిన ఎస్.నారాయన్‌రెడ్డి కుమారుడు భరత్‌తేజరెడ్డి వివాహానికి సీనియర్ నాయకులు పి. విఠల్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధువరులైన భరత్‌తేజరెడ్డి, హరిణిలను ఆశీర్వదించారు. వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వరించిన వారిలో పెద్దేముల్ మండల బిఆర్ ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు మారెపల్లి వెంకట్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిబ్లి, పాండురంగారెడ్డి, గౌతపూర్ రాంరెడ్డి, జనగాం ముకుంద్‌రెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

కొల్చారం, మే14 ప్రభాతవార్త:

పేదింటి ఆడబిడ్డ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి ఆదివారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన బాలమణి, యాదయ్య దంపతుల కుమార్తె దివ్య వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి మంగలి లింగం, శక్తి కేంద్రం ఇంచార్జి సిద్ధిరాంరెడ్డి, ఒగ్గు మహేష్ యాదవ్, రేవు మల్లేష్ యాదవ్, గవ్వల భూమయ్య యాదవ్, బ్యాగరి సురేష్, ఉప స్పంచి బాబు, కోల రవి, కోల పోచయ్య, గ్రామ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాగ్ర పీఠికను ప్రదర్శిస్తున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

రాజ్యాంగంతో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సమానత్వం

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం అని న్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక నా య్యం కల్పించిందని పోచారం మున్సిపల్ కౌన్సిలర్-సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షులు బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 109వ వారం నిత్య పూల కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేధ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ అన్ని వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే భారత రాజ్యాంగాన్ని అగ్రగామిగా నిలిపారని, రాజ్యాంగ ఫలాలు అందిరికి చేరి న్యాయం కల్పించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంతో ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు సిద్దించి పదవులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యంగ పీఠికపై అందరూ ప్రమాణం చేసి పుస్తకాన్ని ప్రదర్శిం చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాను, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు కె.నర్సింగ్‌రావు, ఎం. రాజేశ్‌కుమార్, ఎం.యాదగిరి, సాయిరాజ్‌నాయక్, గణేశ్, నారాయణ, పరందాస్, జాంనాయక్, అర్జున్, లింగం, వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు, మహిపాల్, జంగయ్య, గణేశ్‌గౌడ్, ఆనంద్, విష్ణు, భరత్, నర్సింగ్‌రావు, సచిన్, నితిన్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండి, ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

మోథోడిస్ట్ జిల్లా అధికారి విజయరత్నం

ముగింపు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

మొయినాబాద్, మే 14, ప్రభాతవార్త : బాల్య వయసులో ఆధ్యాత్మిక చింతన వైపు పిల్లలను నడిపించాలి, బాలుడు నడవాల్సిన త్రోవను బాల్యవయస్సులోనే నేర్పించాలని మొయినాబాద్ మోథోడిస్ట్ చర్చ్ జిల్లా అధికారి రెవ.బి.విజయరత్నం అన్నారు, శనివారం రాత్రి మొయినాబాద్ మోథోడిస్ట్ చర్చిలో వెకేషన్ బైబుల్ పాఠశాలను గత సోమవారం నుండి శనివారం సాయంత్రం వరకు మోథోడిస్ట్ సంఘం సండేస్కూల్ విద్యార్థులతో నిర్వహించారు, ఈ కార్యక్రమం వి.బి.ఎస్ డైరెక్టర్ రజిని సూబాష్ అధ్యక్షతన నిర్వహించారు, గత 5 రోజులుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సండేస్కూల్ టీచర్‌లుగా, మంజుల, సుబాష్, రేచల్, హేమ, జెస్సిలు 5 రోజులుగా సండేస్కూల్ పిల్లలకు క్రీస్తు మార్గము గూర్చి, బైబుల్ పాఠాలు, భోధిస్తు ,డ్యాన్స్‌లు, పాఠలు నేర్పించారు, శనివారం సాయంకాలం, వి.బి.ఎస్ పాఠశాల ముగింపు కార్యాక్రమం నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా మోథోడిస్ట్ మొయినాబాద్ జిల్లా అధికారి రెవ.బి.విజయరత్నం, స్మితా. విజయరత్నం, పాస్టర్ జోయెల్, రోజీలిన్ జోయెల్ హజరయ్యారు, సండేస్కూల్ విద్యార్థులు, 5 రోజులుగా క్రీస్తు, గూర్చిన చరిత్రను, బైబుల్ పాఠాలను, కంటస్త వాఖ్యాలను, క్రీస్తు గూర్చిన ఆట,పాఠలతో అందరిని అల్లరించారు, చివరిగా వాక్యబోధన చేస్తు జిల్లా అధికారి బాల్యంలోనే చిన్న పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోనేలా తల్లి,దండ్రులు చూడాలని అన్నారు, దేవుని యందు, భయ,భక్తులు కలిగి జీవించుట క్రీస్తు యేసుకు ఎంతో ఇష్టమైందని, ఒక సమయంలో క్రీస్తు సువార్త చేస్తున్న సందర్భంలో చిన్న పిల్లలు ఆయన వద్దకు వెళ్తుండగా కోంత మంది ఆపారని, అప్పుడు క్రీస్తు చిన్నవారిని నా యోద్దకు రానివండి, వారిదే పరలోక రాజ్యమని అన్నారు, అనే మాటను గుర్తుచేస్తు, యేసుక్రీస్తుకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని తెలిపారు, బైబుల్‌లో బాల్యం గూర్చి ఒక చక్కటి మాట ఉందని, గుర్తు చేస్తు, ఆ మాట బాలుడు నడవాల్సిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తోలిగిపోడని, సామేతల 22: 6వ మాటను గ్రంథములో మాటలను గుర్తుచేశారు ఈ కార్య క్రమానికి బహుమతులు దాతగా టిపిసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాబాద్ దర్శన్, చివరి రోజు భోజనాలకు సూర్య పేపర్ రాజు, డా.ప్రవీణ్‌లు దాతలుగా నిలిచారు, ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సునీల్ కుమార్ ట్రెజరర్, శాబాద్ సం జయ్ మోథోడిస్ట్ సంఘం మెన్స్ ప్రసిడెంట్, ప్రోగ్రామ్ కమిటి చైర్మెన్‌గా రాజేకు మార్, తధితరులు పాల్గోన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించి మోదటి రోజు నుండి భోజనాలు స్పాన్స్‌ర్ చేసినవారికి ప్రతి ఒక్కరికి కృతాజ్ఞాతలు తెలిపారు,

ఘనంగా కళ్యాణకామేశ్వరీ ఆలయ వార్షికోత్సవ పూజలు

శ్రీరామకళ్యాణకామేశ్వరీ నవశక్తి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామకళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవస్థానంలో 21వ వార్షికోత్సవ పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 13న ప్రారంభమైన పూజలు సోమవారం వరకు కొనసాగుతున్నాయని నిర్వహకులు బ్రహ్మశ్రీ బాదంపూడి రామలింగేశ్వరశర్మ తెలిపారు. ఆదివారం గణపతిపూజ, పుణ్యాహవాచనం, సరస్వతీ, దుర్గా, అన్నపూర్ణదేవి మూలవిరాట్‌లకు కళ్యాణ కామేశ్వరీ అమ్మవారికి అభిషేకం, హనుమత్ జయంతి సందర్భంగా అంజనేయస్వామికి అభిషేకం, ఆకుపూజ, అర్చన, మూలమంత్ర హోమాలు, చండీహోమం ఘనంగా నిర్వహించారు. సోమవారం పూర్ణాహుతి, ఉమా కళ్యాణ రామలింగేశ్వరస్వామికి శాంతి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు అర్చకులు శివప్రసాద్, శంభుప్రసాద్‌లు పేర్కొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి

మనూర్, మే 14, ప్రభాతవార్త: మండలంలోని రాయిపల్లి గ్రామ సర్పంచ్ రాంచందర్ సోదరుడి కుమారుడి వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివాహ కార్యక్రమానికి మాజీ ఎంపి, టిపిసిసి ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాస్‌రావుపాటిల్, నాయకులు బోరంచ మాజీ సర్పంచ్ బైండ్ల నారా యణ, నాగోబారావు, గౌస్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయం

కొల్చారం, మే14 ప్రభాతవార్త: కొల్చారంలో మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం హర్షణీయం అని శ్రీ కోలాచల మల్లినాథ సూరి సాహితీపీఠం అధ్యక్షులు జగదీశ్‌చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, మన సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా జరుగుతున్న ప్రగతి గీతిక నలు దిశలా మారుమ్రోగేలా కార్యక్రమాలను చేపడతామని సీఎం కేసీఆర్ ప్రకటించారని అన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ కవి మల్లినాథసూరి జన్మస్థలమైన మెదక్ జిల్లా కొల్చారంలో కోలాచల మల్లినాథసూరి సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. ఇందుకోసం కార్యాచరణ ప్రారంభించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదేశించారని, కొల్చారంలో సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటును ప్రకటించినందుకు శ్రీ కోలాచల మల్లినాథ సూర్తి సాహితి పీఠం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో జరుగుతున్న శ్రీ అభయాంజనేయస్వామి, ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఆధ్యాత్మిక కార్యక్రమాలు కన్నుల పండువ, వైభవంగా సాగుతున్నాయి. ప్రతిష్టాపన మహోత్స వ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమ నిర్వహకులు సుంకిరెడ్డిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఐక్యత ఫౌండేషన్ సహకారంతో శ్రీ అభయాంజనేస్వామి ఆలయాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయలక్ష్మిరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గీతామందిర్‌లో దీక్షాపరులకు చైర్‌పర్సన్ అన్నదానం

భక్తులకు భోజనం వడ్డిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ గీతామందిర్‌లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ హనుమాన్ దీక్షాపరులకు అన్నదానం చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తి, శ్రద్దలతో హనుమాన్ మాలను ధరించి దీక్ష చేస్తున్న భక్తులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేసి అన్నం వడ్డించారు. ఈసందర్భంగా అంతకుముందు అంజనేస్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రంజ జరిగే హనుమాన్ శోభాయాత్రలో మాలదారులు భక్తి, శాంతియుతంగా పాల్గొనాలని ఎస్ఐ అశోక్‌తో కలిసి దేవాలయాల వద్ద అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు వెంకట్‌రెడ్డి, నాయకులు మన్నె సత్తిరెడ్డి, అర్చకులు, భగవద్గీతా భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో హనుమాన్ జయంతి పూజలు

కొడంగల్,మే 14ప్రభాతవార్త హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొడంగల్ పట్టణంలో పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో హనుమాన్ జయంతి విశేష పూజలు నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాకారముగా వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం నిత్య పూజలు కొనసాగుతున్న శ్రీవారి ఆలయంలోని శ్రీవరహస్వామి ఆలయ అవరణలో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి వారికి విశేషంగా పాలు,పెరుగు,తేనె,నెయ్యి,పసుపు,చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారికి అర్చన పూజలతో శ్రీ వీరాంజనేయస్వామి వారికి ఇష్టమైన వడ ప్రసాదం నైవేద్యం సమర్పిస్తు భక్తులకు తీర్ద ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ ధర్మకర్తలు,పట్టణవాసులు పాల్గొన్నారు.

ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో..

ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామికి ఆకుపూజ, చంధన అలంకరణ, అభిషేకాలు చేశారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంనేయస్వామి ఆలయంలో అంజనేయస్వామిని దీక్షాపరులు, భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్ గీతామందిర్‌లో, ఘణాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి, ఎదులాబాద్ ఊరహనుమాన్, మర్రిపల్లిగూడ, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, ఎన్ఎఫ్‌సినగర్, కొండాపూర్, చౌదరిగూడ శ్రీసీతా రామ ప్రసన్నాంజనేయస్వామి, వెంకటాపూర్, వెంకటాద్రిటౌన్‌షిప్ తదితర చోట్ల హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ ఎస్‌బిఐ ఆవరణలో, గీతామందిర్‌లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గత 41 రోజులుగా భక్తి, శ్రద్దలతో హనుమాన్ దీక్షను కొనసాగిస్తున్న దీక్షాపరులు కొండగట్టు అంజనేయస్వామి దర్శనానికి వాహనాలలో బయలుదేరి వెళ్లారు.

శ్రీహనుమాన్ దేవాలయాల్లో..

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

శామీర్‌పేట, మే 14, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న శ్రీహనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు, ప్రత్యేక పూజలు ఘనంగ జరిగాయి. పలువురు భక్తులు విచ్చేసి గ్రామంలో ఉన్న శ్రీవీరహనుమాన్, శ్రీఅభయాం జనేయ స్వామి, శ్రీహనుమాన్‌లను భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, పి.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లోనూ హనుమాన్ జయంతి సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను సందర్శించి దర్శించుకోవటం జరిగింది.

మల్లన్నస్వామికి బోనాలు సమర్పించేందుకు ఊరేగింపుగా వస్తున్న ప్రజాప్రతినిధులు మహిళలు

మాసానిగూడలో మల్లన్న జాతర

శంకర్‌పల్లి, మే 14, ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలం మాసానిగూడలో ఆదివారం మల్లన్న జాతర కన్నుల పండువగా జరిగింది. బోనాల ఊరేగింపు పోతురాజులు విన్యాసాలు జరిగాయి. మహిళలు మల్లన్నస్వామికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీ సత్తయ్య, ఎంపిటిసి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

శంకర్‌పల్లి, మే 14, ప్రభాతవార్త: శంకర్‌పల్లిపట్టణంలో హైదరాబాద్ రోడ్డు పక్కన నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేశాలయానికి మండలంలోని పొద్దుటూరు గ్రామ సర్పంచ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి లక్ష రూపాయాల విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులకు ఆదివారం అందజేశారు. పొద్దుటూరు గ్రామానికి చెందిన బొల్లారం వెంకటరెడ్డి, ఎంపిటిసి ప్రవళిక దంపతులు కలిసి దేవాలయానికి లక్షా 11 రూపాయాలను అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా ఇలాంటి దేవాలయం నిర్మాణం జరగలేదన్నారు. శంకర్‌పల్లి పట్టణంలో దేవాలయాన్ని నిర్మిచ డం సంతోషంగా ఉందన్నారు.

మహేశ్వరం మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మహేశ్వరం, మే 14, ప్రభాతవార్త: మహేశ్వరం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రెన్సిపాల్ బి.ధనుంజయ్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 15 నుంచి 30వ తేది వరకు స్వీకరించనుట్లు ప్రత్యేక్ష తరగతులు జూన్ 1వ తేది నుండి ప్రారంభయవుతాయని వివరించారు.ఆర్హత కలిగిన విద్యార్థులు టిసి,పదవ తరగతి మెమో,ఆధార్ కార్డు,ఒక పాస్‌ఫోటోతో మహేశ్వరం మోడల్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో ఎంపిసి,బైపిసి,సిఇసి,ఎంఇసి గ్రూపుల్లో 44చొప్పున సీట్లు అందుమాటులో ఉన్నాయని చెప్పారు.పదవ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు వివరించారు.

నేటి నుండి సిఎం కప్ క్రీడల పోటీలు

మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపిడీఓ ఫారుఖ్ హుస్సేన్

ఆమనగల్లు, మే14, ప్రభాతవార్త: మండల స్థాయి సిఎం కప్ క్రీడల పోటీలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. పోటీలను నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్దం చేశారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలకు పోటీలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ ఫారుఖ్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మే 15 నుండి 17 వరకు మూడురోజుల పాటు టోర్నీ కొనసాగుతుందని, మహిళలు, పురుషులకు వేరువేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని ఫారూఖ్ హుస్సేన్ కోరారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి : సుధాకర్

యాచారం, మే 14 ప్రభాతవార్త

అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ దిగ్గజ సంస్థ ఫాక్స్‌కాన్ కంపెనీ భూమి పూజకు మంత్రులు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డిలు నేడు విచ్చేస్తున్నారని, అనంతరం కొంగర కలాన్ కలెక్టరేట్ వద్ద ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవ ంతం చేయాలని నందివనపర్తి బిఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పంది సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ సభకు గ్రామం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఫోటో: సంకల్ప ధ్వజార

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఘనంగా ముగిసిన మెథడిస్ట్ జాతర

జహీరాబాద్, మే 14, ప్రభాతవార్త: పట్టణ శివారులోని ఆల్లీపూర్‌లోని క్రైస్తవ మెథడిస్ట్ 91వ జాతర మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. శుక్రవారం జండా ప్రదర్శనతో ప్రారంభమైన జాతర ఉత్సవాలు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. జాతర ముగింపును పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, టిపిసిసి నేత వై.నరోత్తం, డిఎస్ జాన్ వెస్లీ పాస్టర్లు రవికుమార్ జాన్, జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధివినాయకుడిని దర్శించుకున్న బిఆర్ఎస్ నేతలు

-ఆలయంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

సిద్ధివినాయకుడిని దర్శించుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు

న్యాల్‌కల్, మే 14,ప్రభాతవార్త: మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు సిద్ధివినాయక ఆలయాన్ని బుధవారం బిఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఆలయానికి టిఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మైనార్టీ కమిషన్ సభ్యులు, మాజీ మంత్రి మహ్మద్ ఫరీదుద్దీన్ తనయులు మహ్మద్ తన్వీర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని మండలంలోని ఆయాగ్రామాల నాయకులు,ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు.

హద్నూర్‌లో విశ్వానందగిరికి గురు పట్టాభిషేకం

-హాజరైన పీఠాధిపతులు

హద్నూర్‌లో దత్తగిరి ఆశ్రమంలో పట్టాభిషేకంలో పాల్గొన్న పీఠాధిపతులు

న్యాల్‌కల్, మే 14, ప్రభాతవార్త: మండలంలోని హద్నూర్ గ్రామంలో శ్రీదత్తగిరి ఆశ్రమంలో కొనసాగుతున్న పట్టాభిషేకం పూజా కార్యక్రమాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. విశ్వానందగిరి మహారాజ్‌కు గురు పట్టాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టాభిషేకం పూజా కార్యక్రమాలకు 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరిమహారాజ్, సిద్ధేశ్వరస్వామి, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, డాక్టర్ సిద్ధేశ్వర మహారాజ్ హాజరయ్యారు. ఆదివారం ఆశ్రమంలో గణపతి పూజ, గోపూజ, రుద్ర హోమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మ, సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని కొనియాడారు. పట్టాభిషేక పూజా కార్యక్రమాలకు ఆయా ఆశ్రమాల నుంచి పీఠాధిపతులు, హద్నూర్ గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీఠాధిపతులను దర్శించుకున్నారు.

నేడు హద్నూర్‌లో సిఎం క్రీడలు ప్రారంభం

-హాజరుకానున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, మే 14, ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీన మండలంలోని హద్నూర్ గ్రామంలో ముఖ్యమంత్రి క్రీడాపోటీలను ఎమ్మెల్యే కొనంటి మాణిక్‌రావు ప్రారంభించనున్నట్లు ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే క్రీడల కార్యక్రమానికి ఎంపిపి అధ్యక్షులు, జడ్పీటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలని ఎంపిడిఓ సూచించారు.

సెర్ప్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సిఐటియు కార్యదర్శి బాల్‌నర్సయ్య

వీఎఓల సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటియు నాయకుడు

కొండపాక, మే 14, ప్రభాతవార్త : ఐకెపి వీఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఐకెపి కార్యాలయం వద్ద వారి సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. వీఓఎలకు కనీస వేతనం రూ॥ 26 వేలు చేలించాలన్నారు. గ్రామల్లో మహిళాలతో సంఘాలను ఏర్పాటు చేయడంలోను, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని వివరించి చెప్పడంలోను వారధిగా ఉంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు కల్పించిన ఇన్సురెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వీఓఎలకు రూ॥ 10 లక్షల సాధారణ, ఆరోగ్య భీమా కల్పించలన్నారు. ఇప్పటికైన వారి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో చంద్రకళ, లక్ష్మి, మహలక్ష్మి, భాగ్యశ్రీ, తలపాక కిష్టయ్య, శంకర్, యాదవరెడ్డి, దోమ్మాట యాదయ్య, సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయమ వస్తువుల కోసం నిధుల మంజూరు

కొండపాక, మే 14, ప్రభాతవార్త : దుద్దెడ గ్రామ యువకుల వ్యాయమం కోసం ఆడిగిన వెంటనే నిధులు మంజూరి చేసిన మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డికి సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, బిఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. దుద్దెడలో వారు మాట్లాడుతూ యువకుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆడిగిన వెంటనే వ్యాయమం చేసే వస్తువుల కొనుగోలుకు తన నిధుల నుండి రూ॥ 7.20 లక్షలు మంజూరుచేసి ప్రొసిడింగ్స్ అందించిన ఎమ్మెల్సీకి రుణపడి ఉంటామన్నారు. త్వరలో వ్యాయమం పరికరాలను కొనుగోలుచేసి యువకులకు అందుబాటులోకి తెస్తామని వివరించారు. యువులు వ్యాయమంచేసి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

వ్యాయమ పరికరాల కోసం ప్రొసీడింగ్స్ అందిస్తున్న మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

కొండపాక, మే 14, ప్రభాతవార్త

రవీంద్రనగర్‌లో శ్రీభక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ,బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్ట మహోత్సవాలు నూతంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం 6 గంటలనుండి స్థాపియత దేవత పూజ, గర్తసంస్కారము, గర్తన్యాసము, ఉదయం 9.24 నిమిషాలకు శతభిషా నక్షత్రయుక్త మిథున లగ్న శుభ ముహూర్తాన మాధవనంద సరస్వతీ స్వామిచే యంత్ర ప్రతిష్ట, నవగ్రహ సహిత ఆంజనేయస్వామి విగ్రహ, నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నేత్రోన్మీలనము, శాంతి పౌష్టిక హోమము, పూర్ణహుతి, ప్రతిష్ట మూర్తులకు షోడోపచార పూజ,మంగళహారతి, మంత్రపుష్పం, అవబృదం, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాద వినియోగం, సీతారాముల కళ్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటెరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల

హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రజా ప్రతినిధులు

ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచులు అమ్ముల రమేష్, ముస్త్యాల కనకయ్య, ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, బూర్గుల సురేందర్, మంద ఐలయ్య, కొడెల మల్లేశం, ఉప సర్పంచ్ మంద కొమురయ్య, అనంతుల నరేందర్, కొండ్ర రవి, ఐలయ్య, రామరావు, కనకచారి, తుప్పుడు కనకయ్య, గొనె శ్రీనివాస్, కొడెల శ్రీనివాస్, భిక్షపతి, రాములు తదతరులు పాల్గొనగా సర్పంచ్ వాసరి లింగరావు ప్రజాప్రతినిధులకు, నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నాలుగు రోజులుగా సాగిన మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి.

సోమన్నగారి లక్ష్మక్క చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా సోమన్నగారి లక్ష్మక్క ద్వితీయ వర్ధంతి

నర్సాపూర్, మే 14, ప్రభాతవార్త: టిపిసిసి కార్యదర్శి సోమన్నగారి లక్ష్మక్క ద్వితీయ వర్ధంతిని నర్సాపూర్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా లక్ష్మక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మక్క భర్త, టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని బిసిలకు అన్యాయం జరుగుతుందని వారి కోసం పోరాడిన వారిలో అక్క్షక్క ఒకరని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్,కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేషం, కౌడిపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రావు, కొల్చారం మండల అధ్యక్షులు మల్లేషంగౌడ్, శివ్వంపేట మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, వెల్దుర్తి మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, నాయకులు అశోక్, నర్సాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వసీం, మైనార్టీ మండల అధ్యక్షులు అజ్మత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్, ఎన్ఎస్‌యుఐ ఇంచార్జీ మణిదీప్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి భరత్‌గౌడ్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్,రశీద్‌బాయ్, మల్లేష్‌యాదవ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద వధువు పెళ్లికి ఎమ్మెల్యే సహాయం

రాయపోల్, మే 14 ప్రభాతవార్త : తల్లిదండ్రులు లేని పేద వధువు పెళ్లికి ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు, రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన నందిని వివాహం అదివారం జరిగింది. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పెళ్లికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేసారు. ఎమ్మెల్యే వెంట బిజెపి సీనియర్ నాయకులు రాజాగౌడ్, రామగౌడ్, నరేష్, బాలరాజ్, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పేదింటి అడపడుచుకు పుస్తెలు, మెట్టెల బహూకరణ

వర్గల్, మే 14 (ప్రభాతవార్త): పేదింటి ఆడపడుచుకు పుస్తెమెట్టెలను అందజేయడం చాలా సంతోషంగా ఉందని వర్గల్ గ్రామ ఉపసర్పంచ్ పసుల రమేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. వర్గల్ గ్రామానికి చెందిన బాగనోల్ల మల్లేశం సుజాత దంపతుల కూతురు వివాహం సోమవారం ఉండగా తనకు తోచిన సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ ముదిరాజ్ సంఘం సభ్యులు పసుల లింగం, భాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, మే 14 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన రుద్రారం సత్తమ్మ, మొద్దు మణికంఠలు వేర్వేరు పరిస్థితుల్లో శనివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ మృతుల కుటుంబాలను ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు నాయకులు జుట్టు సుధాకర్, శ్రీగిరిపల్లి కృష్ణ, గిద్దల బిక్షపతి, స్వామి, వార్డు సభ్యులు రాజు, కుమ్మరి పోచయ్య, బాల్‌నర్సు తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

వర్గల్, మే 14 (ప్రభాతవార్త): వర్గల్ మండలం గౌరారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో తెలుగుపండిట్‌గా విధులు నిర్వహిస్తున్న పర్నంధి రామకృష్ణ (42) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. రామకృష్ణ హైద్రాబాద్‌లోని అల్వాల్‌లో నివాసం ఉంటుండగా స్వగ్రామం తొగుట కాగా అతనికి భార్యతో పాటు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.

సంతాపం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయుడు రామకృష్ణ క్యాన్సర్ మహమ్మారి వల్ల మృతిచెందడం చాలా బాధాకరమని గౌరారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ సర్పంచ్ భోంరెడ్డి వినోద నర్సింహ్మారెడ్డిలు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గౌరారం పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థుల అభిమానాన్ని సంపాదించుకున్నారని, ఉపాధ్యాయుడు రామకృష్ణ లేని లోటు ఎవరూ తీర్చలేరన్నారు. వారి కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు ఎంపిటిసి కడపల బాల్‌రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్, విద్యార్థులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, మే 14, ప్రభాతవార్త: దేవాలయాలు మానసిక ప్రశాంతకు నిలయాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి చందంపేట గ్రామం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేవాలయాలను సందర్శించడానికి కొంత సమయాన్ని కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో పురాతన ఆలయాలను అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచులు శ్రీలత, మంచాల లక్ష్మణ్, గౌడ సంఘంనాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, మే 14, ప్రభాతవార్త: మండల పరిధి మడూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు,రామవ్వ కుమార్తె భవాని వివాహం ఆదివారం జరుగగా పీసీసీ సభ్యులు మ్యాదం బాలకృష్ణ ఆర్థిక సహాయం పంపగా స్థానిక కాంగ్రెస్ నాయకులు కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, నాయకులు మల్లేష్, నవీన్,రాములు, నరేష్, హరిష్, మధు, నర్సింహచారి, నాగులు,కుమార్,పోచయ్య, నర్సింలు ఉన్నారు.

బొడ్రాయి పండుగకు గ్రామస్తులు సహకరించాలి

అక్కన్నపేట, మే 14,ప్రభాతవార్త : మండలంలోని గౌరవెల్లి గ్రామంలో జరగబోయే బొడ్రాయి పండగకు గ్రామస్తులు సహకరించాలని ఆ గ్రామ సర్పంచ్ బైరగోని పుష్ప ప్రేలు,ఎంపిటిసి మజ్జిగ మొగిలి అన్నారు.ఆదివారం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బొడ్రాయి పండగ గురించి మాట్లాడుతూ మే 24న భూమిపూజ,31న దేశ గురువు ద్వార బొడ్రాయి గ్రామ ప్రవేశం,అనంతరం నాభి శిలా యంత్ర ప్రతిష్ట,జూన్5న బొడ్రాయి కార్యక్రమాలు ప్రారంభమై 8వ తేదీన ముగుస్తాయన్నారు.గ్రామస్తులు అంతా కలసి కట్టుగా ఈ పండగను జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి నిర్వాహక కమిటీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

కొండపాక, మే 14, ప్రభాతవార్త : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కుకునూరుపల్లిలోని వేప చెట్టు హనుమాన్ దేవాలయంలో అభిషేకం, చందనాభిషేకం, నాగవల్లి దళములచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భజన మండలి సభ్యులచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థప్రసాద వితరణ చేశారు. భక్తులు హనుమాన్ స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

హుస్నాబాద్ పట్టణంలో...

హుస్నాబాద్ టౌన్, మే 14, ప్రభాతవార్త : పట్టణంలోని శివాజీ నగర్‌లో ఆదివారం రోజున హనుమాన్ జయంతి వేడుకలను శ్రీ దాస ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం,హోమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మెన్ శంకర్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వె ంకన్న, రాజిరెడ్డి, మాదవరెడ్డి, రవిందర్,ప్రభాకర్,ఆలయ పూజారి పవన్‌మూర్తిశర్మ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

లాల్‌సింగ్‌నాయక్ తండాలో గిరిజన సంక్షేమ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

ఘనంగా గిరిజన సంక్షేమ సంఘం ఆవిర్భావ వేడుకలు

సంగారెడ్డి, మే 14, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ సంఘం 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం పుల్కల్ మండలంలోని లాల్‌సింగ్ నాయక్ తండాలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు, గిరిజనతండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని 2012 లో 48 గంటల ఉపవాస దీక్షను, 2014లో జహీరాబాద్ నియోజకవర్గంలోని మోతిమాత ఆలయం నుంచి 100 కిలో మీటర్ల దూరంలోని సంగారెడ్డి వరకు పాదయాత్ర చేపట్టామని గుర్తు చేశారు. గిరిజన తండాల్లో అక్షరాస్యత పెరిగేలా మూడనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు సంఘం పోరాట ఫలితమే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్‌నాయక్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షులు దినేష్ నాయక్ నాయకులు రాథోడ్ రామ్ చందర్ నాయక్, బ్యాతోల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, రాములు, పాండు, దేవిదాస్, కిషన్, దుర్వాస్, రవీందర్, తిలక్, నవీన్ నాయక్, ఆకాష్, బద్రీనాథ్, బల్లు, కిరణ్ పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి ఎల్ఓసి అందచేసిన ఎంపి బిబి పాటిల్

జహీరాబాద్, మే 14, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన అనీస్ ఫాతిమా ఆనారోగ్యంతో అవస్థలు పడుతుండటంతో మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని ఎంపి బిబి పాటిల్ ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం మెరుగైన చికిత్సలు అందుకునేందుకు ఎల్ఓసిలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు షేఖ్ ఫరీద్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు

జహీరాబాద్, మే 14, ప్రభాతవార్త: పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ షేఖాపూర్ ఎల్.జనార్ధన్ కుమార్తె వివాహం ఆదివారం బౌద్ధమత పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. వివాహ కార్యక్రమానికి జహీరాబాద్, అందోల్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, చంటి క్రాంతి కిరణ్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, డిక్కీ జాతీయ అధ్యక్షులు నర్ర రవికుమార్, జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, మైనార్టీ కమీషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, టిపిసిసి నేత వై నరోత్తం, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, స్టేట్ సేల్టెక్స్ అధికారి శ్యామ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, రాయికోడ్ జడ్పీటిసి సభ్యులు మల్లికార్జున్‌పాటిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కిషన్‌పవార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్ తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొండపాక, మే 14, ప్రభాతవార్త : వెలకట్ట శివారులోని సాయి కృప ఫార్మసీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రో. మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో చదువుకొని వివిధ కంపెనీల్లో, వివిధ హోదాల్లో పనిచేస్తూ సంతోషంగా జీవిస్తున్నమన్నారు. కళాశాలలో చదువుకున్న రోజులను నెమరు వేసుకున్నారు. అనంతరం డైరెక్టర్ ప్రొపెసర్ మాల్లారెడ్డి మాట్లాడుతూ పార్మ రంగం ఎప్పటికి ఎవర్ గ్రీన్ అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ శశిధర్‌రెడ్డి, మామిడాల శ్రీనివాస్, రమేష్, రాజిరెడ్డి, భైరయ్య, రఘురాంరావు, ప్రిన్సిపాల్ డా॥ ఎస్,వై మంజునాథ్, వైస్ ప్రిన్సిపాల్ డా॥ గణేష్ అధ్యాపకులు రమేష్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్తులకు వాటర్‌బాటిళ్ల పంపిణీ

కొండపాక, మే 14, ప్రభాతవార్త : భక్తితోనే మనిషి జీవితానికి విముక్తి లభిస్తుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. హనుమాన్ మాల విరమణకు కొండగట్టు హనుమాన్ దేవాలయానికి కాలి నడకన వెళ్తున్న భక్తులకు రవీంద్రనగర్‌లోని రాజీవ్ రహదారిపై ఆయన వాటర్ బాటిళ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంపాదించినదంట్లో కొంత దానదర్మాలకు కార్యక్రమాలకు ఉపయోగించడం వల్ల మనకు పుణ్యం లభించడమే కాకుండా మనశాంతిగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఎంతో కొంత దానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గత నాలుగు రోజుల నుండి పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

తోర్నాల్‌లో బొంగొండేశ్వర విగ్రహావిష్కరణ

తోర్నాల్‌లో బొంగొండేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మనూర్, మే 14, ప్రభాతవార్త: మండలంలోని తోర్నాల్ గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం మహాత్మా బొంగొండేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీమచందర్ అవుదాపూర్ మహారాజ్ ఆధ్వర్యంలో సాగిన ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారు సంక్షమే సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్‌శెట్టి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారు సంక్షమే సంఘం ఉపాధ్యక్షులు గోవింద్ యాదవ్, గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం నారాయణఖేడ్ తాలుకా అధ్యక్షులు ఓం ప్రకాశ్, కాలే ఉఆజు హనుమంత్, గ్రామ అధ్యక్షులు తుకారం దశరథ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మహార్యాలీ గోడపత్రిక ఆవిష్కరణ

ఝరాసంగం, మే 14 ప్రభాతవార్త : లింగాయత్‌లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే మహార్యాలీని జయప్రదం చేయాలంటూ వీరశైవ లింగాయత్ బాధ్యులు ఆదివారం ఝరాసంగంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ ఝరాసంగం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్ మాట్లాడుతూ వీరశైవులను ఓబిసిగా ప్రకటించడం, ఢిల్లీలో నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనానికి అనుభవ మండపము అని నామకరణం చేయడం, అందరి వాడు మహాత్మా బసవేశ్వరుడి సూక్తులను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెజి నుంచి పిజి వరకు పాఠ్యపుస్తకాల్లో ప్రచురించడం, పేదలింగాయత్‌ల ఉన్నతికి ఆర్థిక సహకారంతో కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలాంటి డిమాండ్‌లతో మహార్యాలీని నిర్వహిస్